# అక్రమ అరెస్టులను సహించేదిలేదు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు సాజిద్

కేశంపేట, మార్చి 14: ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును సహించేది లేదని, జర్నలిస్టుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ యువ నాయకుడు సాజిద్ అన్నారు. కేశంపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సమస్యలను లేవనెత్తితే సమాధానం చెప్పడం చేతగాక సభ నుంచి బయటకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అక్రమంగా సస్పెన్షన్ వేటు వేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు యాదయ్య, సజ్జుపాషా తదితరులు పాల్గొన్నారు.

### విమర్శలు సిగ్గుచేటు

**మంచాల :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోవడంతో పాటు బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటని ఇబ్రహీంపట్నం నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లాలాగారి జంగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు స్పీకర్ సస్పెన్షన్ వేటు వేయడం సరి కాదన్నారు.

# ఆధునిక సేద్యంతో అధిక దిగుబడులు



చిత్తాపూర్‌లో పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

మంచాల, మార్చి 14 : ఆధునిక సేద్యంతో అధిక దిగుబడులు సాధించేందుకు విజ్ఞాన కేంద్రం నిరంతరం రైతులకు అండగా ఉంటుందని డాక్టర్ చంద్రకాంత్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిత్తాపూర్, బండలేమూరు, మంచాల గ్రామాల్లో రంగారెడ్డి జిల్లాలోని ఐసీఏఆర్, క్రీడా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పలు రకాల పంటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జల సంరక్షణ, పంటల పెరుగుదల, శ్రమ, ఖర్చుల తగ్గింపు నేల దుమ్ము నివారణ తదితర వాటితో రైతులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డీ సుధీర్, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ గౌతమ్, నీర్‌ఛవాన్, రైతులు పాల్గొన్నారు.

# 63వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



దీక్షలో పాల్గొన్న భూ బాధితులు

చేవెళ్ల రూరల్, మార్చి 14 : శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్, వెలిమెల తండా శివారులోని లంబాడ గిరిజనులు తమ 80 ఎకరాల బిలాదాకాల భూముల ఆక్రమణలపై చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 63వ రోజుకు చేరాయి. శుక్రవారం దీక్షలో పాల్గొన్న భూ బాధితులు మాట్లాడుతూ.. పలు రియల్ ఎస్టేట్ కంపెనీల వారు తమకు సంబంధించిన భూములను ఆక్రమించారని, ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీక్షలో పి.లక్ష్మణ్, రవి, శంకర్, బాబు, లక్ష్మణ్, చందర్ రెడ్డి, గోపి, సోనిబాయి, వసుంధర, తులసి, గోమా, మున్న, శంకరమ్మ, మాణెమ్మ, పి.కవిత, వెంకటయ్య, శాంతయ్య, కొండకల్ మాజీ వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మర్రివాగు రాజు, తండా వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌కు సన్మానం



ఎమ్మెల్సీగా ఎన్నికైన శంకర్ నాయక్‌ను సన్మానిస్తున్న లచ్చిరాం

తుర్కయాంజాల్, మార్చి 14 : ఎమ్మెల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్‌ను శుక్రవారం సన్మానించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆయన నివాసంలో లంబాడి ఐక్య వేదిక రాష్ట్ర ఉద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శి, సేవాలాల్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ మునగనూర్ ఉపాధ్యక్షుడు ఉదావత్ లచ్చిరాం తదితరులు శంకర్‌నాయన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అనంతరం స్థానిక భవన నిర్మాన కార్మికులతో కలిసి హోలీ సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికైన దాసోజు శ్రవణ్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. బీఆర్ఎస్ ఖైరతాబాద్ డివిజన్ సీనియర్ నాయకులు బొలిగద్ద అంజన్‌కుమార్ నేతృత్వంలో శ్రీశైలం దేవస్థానం అర్చకులు వీరయ్యస్వామి, రఘుశర్మలు ఆయన నివాసంలో ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్, చంద్రశేఖర్, వినయ్ యాదవ్, బంటారం చంద్రశేఖర్‌రెడ్డి, శ్యామ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
**- ఖైరతాబాద్, మార్చి 14**

# సోషలిజంతోనే మానవాళికి ప్రయోజనం

హిమాయత్ నగర్, మార్చి 14: సోషలిజంతోనే మానవాళికి ప్రయోజనం చేకూరుతుందనే విషయాన్ని కమ్యూనిజం పితామహుడు కారల్ మార్క్స్ రుజువు చేశారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కారల్ మార్క్స్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం హిమాయత్ నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో కారల్ మార్క్స్ చిత్ర పటానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రామిక వర్గ ప్రజలను ఐక్యం చేసేందుకు కారల్ మార్క్స్ రచనలు, తత్వాలు ఉపయోగ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ ఐ నేతలు కమలాకర్, మర్రి శ్రీమాన్, గోవింద్, శ్రీరాములు, అంజయ్య, నరసింహ, రాజేందర్, సురేందర్, శివ, వినోద్ పాల్గొన్నారు.



చేవెళ్ల రూరల్ : హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



కేశంపేట : కొండారెడ్డిపల్లిలో హోలీ సంబురాల్లో పాల్గొన్న యువకులు



మొయినాబాద్: చిలుకూరులో హోలీని పురస్కరించుకుని డ్యాన్స్ చేస్తున్న ప్రజలు

# రంగుల సంబురాలు

- జిల్లాలో వేడుకగా హోలీ పర్వదినం
- ఉత్సాహంగా పాల్గొన్న యువత
- ఉల్లాసంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ.. డ్యాన్స్‌లు చేస్తూ.. సందడి

ఆనందాలకేళి.. రంగురంగుల హోలీ అంటూ హోలీ పర్వదినాన్ని జిల్లావాసులు, యువతీ, యువకులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లాలోని గ్రామాల్లో ఒకరిపై ఒకరు రంగులను చల్లుకుంటూ ఉల్లాసంగా సందడి చేశారు. డ్యాన్స్‌లు చేస్తూ ఉత్సాహంగా గడిపారు. చిన్నపెద్ద తేడా లేకుండా రంగులను చల్లుకున్నారు. యువత కేరింతలు కొడుతూ రంగుల పండుగను ఘనంగా జరుపుకొన్నారు. గురువారం రాత్రి కాముడి దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.
– న్యూస్ నెట్‌వర్క్, రంగారెడ్డి జిల్లా, మార్చి 14



కడ్తాల్: మండల కేంద్రంలో హోలీ వేడుకల్లో యువత కేరింతలు



మంచాల: ఆరుట్లలో హోలీ పండుగలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు



షాద్‌నగర్‌టౌన్ : హోలీ సంబురాలలో మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్



యాచారం : మేడిపల్లి గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్‌లో హోలీ సంబురాలు



చేవెళ్లటౌన్: హోలీ సంబరాలు జరుపుకొంటున్న మహిళలు



కొందుర్గు : హోలీ సంబురాల్లో మాజీ వైస్ ఎంపీపీ, చిన్నారులు



ఆమనగల్లు : హోలీ వేడుకల్లో ఎస్సై వెంకటేశ్



షాబాద్ : హోలీ వేడుకల్లో పాల్గొన్న నాయకులు, యువకులు



కేశంపేట : నిర్దవెల్లి గ్రామంలో హోలీ ఉత్సవాల్లో పాల్గొన్న చిన్నారులు, యువకులు



మొయినాబాద్: రంగులు చల్లుకుంటున్న యువకులు



కడ్తాల్: మండల కేంద్రంలో కాముడి దహనంలో పాల్గొన్న నాయకులు



మంచాల: జాపాలలో హోలీ పండుగ సందర్భంగా రంగులు చల్లుకుంటున్న యువత



షాద్‌నగర్‌టౌన్ : హోలీ సంబురాలలో చిన్నారులు



షాద్‌నగర్‌టౌన్ : ఆకాశమే హద్దుగా మహిళల ఉత్సాహం



యాచారం : మల్కీజ్‌గూడలో కామదహనం చేస్తున్న గ్రామస్తులు



శంకర్‌పల్లి మున్సిపల్‌లోని గణేశ్ నగర్ కాలనీలో..



మొయినాబాద్: సురంగల్‌లో హోలీ సంబురాల్లో యువకులు



షాబాద్ : గొల్లూరుగూడలో హోలీ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు



షాబాద్ : పెద్దవేడులో హోలీ సందర్భంగా కామదాహనం చేస్తున్న గ్రామస్తులు

# నిర్మానుష్య ప్రాంతాల్లోకి వెళ్లొద్దు

- ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు
- విజిబుల్ పోలీసింగ్ చేసి 8 కిలోమీటర్ల కాలినడకన పెట్రోలింగ్



కాలి నడకన పెట్రోలింగ్ చేస్తున్న ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు, సీఐ జగదీష్ తదితరులు

ఆదిబట్ల, మార్చి 14 : కొంత మంది నేరస్తులు నిర్మానుష్య ప్రాంతాలను ఎంచుకుని నేరాలకు పాల్పడుతున్నారని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్‌శెట్టిగూడ గ్రామంలో విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. నేరాల నియంత్రణలో కొహెడ రోడ్డు నుంచి కాలి నడకన బ్రాహ్మణపల్లి జంక్షన్ వరకు దాదాపు 7.6 కిలోమీటర్ల వరకు పెట్రోలింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతం పూర్తిగా చెట్లతో నిండి పోయి ఉన్నదన్నారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా నేరస్తులు నేరాలకు పాల్పడటానికి ఈ ప్రదేశాలను ఎంచుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో పలు ఘటనలు చోటు చేసుకున్నాయని తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రయాణించే వారు ఒంటరిగా వెళ్లరాదన్నారు. ఎప్పుడైనా ఎవరికైనా అనుమానస్పదంగా వ్యక్తులు కన్పిస్తే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. మహిళలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో పోలీస్ పెట్రోలింగ్ మొబైల్ వాహనాలు ప్రత్యేంకగా ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఇబ్రాహీంపట్నం సీఐ జగదీష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# నంద్యాతండాలో నీటి ఎద్దడి



నీటి కోసం పెట్టిన బిందెలు

కొందుర్గు, మార్చి 14 : మండల పరిధిలోని ధర్మ్యాతండా పంచాయతీలో ఉన్న నంద్యాతండాలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తండాలో దాదాపు వంద కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నారు. ఒకే బోరు మోటర్ ఉంది. ఆ బోరులో కూడా ఉదయం కొద్దిసేపు మాత్రమే నీరు రావడంతో తండాలో నీటి ఎద్దడి సమస్య ఉత్పన్నమైందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ నీరు వస్తేనే ప్రజలందరికీ నీరు అందుతుందన్నారు. మిషన్ భగీరథ నీరురాక వారం రోజులు కావస్తుండడంతో నీటి సమస్య మరింత తీవ్రమైందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటి ఎద్దడిని నివారించాలని ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుడు మోతీలాల్ కోరుతున్నారు.

# అక్రమ మద్యం పట్టివేత



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

యాచారం, మార్చి 14 : అక్రమంగా విక్రయిస్తున్న మద్యం బాటిళ్లను శుక్రవారం సాయంత్రం యాచారం పోలీసులు పట్టుకున్నారు. సీఐ నందీశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని తమ్మలోనిగూడలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పోలీసులు గ్రామంలో ఉన్న కిరాణ దుకాణాలపై దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన రాములు కిరాణ షాపులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఆయన వద్ద ఉన్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



షాబాద్ మండల పరిధిలోని మల్లారెడ్డిగూడ గ్రామంలో ఎన్‌ఆర్‌జీఏస్ నిధులు రూ.5లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులను శుక్రవారం మాజీ సర్పంచ్ చందిప్ప జంగయ్య ప్రారంభించారు.
**- షాబాద్, మార్చి 14**